www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 ఫిబ్రవరి 2024
5
కాకినాడ

నేటి నుంచి రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే గేటును ట్రాక్ మరమ్మ తులలో భాగంగా నేటి నుం చి మార్చి 6 వరకూ మూసి వేస్తున్నట్లు రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ మేరకు రైల్వే గేటు మార్గంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించాలని ఇప్పటికే తహశీల్దార్, సిఐలకు తెలియచేసినట్లు తెలిపారు.

రైల్వే గేట్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బోర్డు

శివారుకు సమస్యలెన్నో..!

- రైతులకు తప్పని సాగు నీటి కష్టాలు
- బీడు వారుతున్న పంట పొలాలు
- అన్నదాతల గోడు పట్టని అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పిఠాపురం మండలం పి.దొంతమూరు, వెల్దుర్తి, రాయవరం, పి.తిమ్మాపురం తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు, గ్రామ సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు ఇటీవల కిర్లంపూడిలో ఏలేరు ఇరిగేషన్ సెక్షన్ ఆఫీసు వద్ద ఆందోళన చేపట్టారు. కార్యాలయాన్ని ముట్టడించి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అయినా అధికారులు స్పందించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ప్రతి ఏటా ఇక్కడి రైతాంగానికి సాగునీటి కష్టాలు తప్పడం లేదు.

ఏలేరు ఆయకట్టు కింద శివారు పంట పొలాలకు సాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయి. ఏలేరు ఆధునీకరణ లేకపోవడంతో కాలువలు అధ్వానంగా మారిపోయాయి. దీంతో పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, పెద్దాపురం, సామర్లకోట తదితర ప్రాంతాల శివారు రైతులకు కష్టాలు రెట్టింపు అవుతున్నాయి. ఈ ఏడాది కూడా రబీ సాగుకి అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పూర్తిస్థాయిలో సాగు నీరందక వరి పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రధానంగా పలు సాగునీటి కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో ఏలేరు నీటిపై ఆధారపడిన వీరి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. నీరందుతుందనే ఆశతో వరి నాట్లు వేయగా ఇప్పుడు పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం వచ్చి పడింది. గత కొన్ని రోజులుగా చుక్కనీరు రాకపోవడంతో పొలాలు నెర్రవారి చేతిక ి రాకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాళ్ళరేవు మండలం పోలేకుర్రులో నెర్రలు తీస్తున్న పంట పొలంలో ధీనంగా చూస్తున్న రైతు కన్నీడి రాంబాబు

కాకినాడ జిల్లా పరిధిలోని వివిధ సాగునీటి వ్యవస్థల కింద ఈ ఏడాది 1.91 లక్షల ఎకరాల్లో రైతులు రబీ సాగు చేపట్టారు. ఏలేరు ప్రాజెక్టు సాగు నీటి ఆధారంగా జగ్గంపేట, పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాల్లోని దాదాపు 53 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. ప్రస్తుతం పిఠాపురం మండలంలోని కొన్ని గ్రామాల్లో సుమారు 2500 ఎకరాలకు సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎకరాకు ఇప్పటివరకు రూ.15 వేలు నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడులు పెట్టగా సాగునీరు లేక పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల జగ్గంపేట ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో ఈ సమస్యను కాకినాడ ఎంపి వంగా గీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తక్షణమే సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా అధికారులు కదలిక లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

నేను రెండు ఎకరాల 50 సెంట్లు సాగు చేస్తున్నాను. ఎకరాకు ఇప్పటివరకు 15 వేలు పైనే పెట్టుబడి పెట్టాను. మొదట్లో సక్రమంగానే అందినా గత కొన్ని రోజులుగా సాగునీటి కోసం అధికారులు చుట్టూ తిరుగుతున్నాం. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సాగునీరందేలా చర్యలు తీసుకోవాలి.

–రాసంశెట్టి సతీష్, రైతు, పి. దొంతమూరు, పిఠాపురం మండలం

ఇతర అవసరాలకు మళ్లింపు మళ్లింపు

ఏలేరు నీటిని సాగు అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు మళ్లిస్తూ ఉండడంతో ఏటా రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం సుమారు 11 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. ఇందులో 4.50 టిఎంసిలను విశాఖ నగర త్రాగునీటికి, స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం తరలిస్తున్నారు. అలాగే 4.5 టిఎంసిలు డెడ్ స్టోరేజి నిమిత్తం కేటాయించారు. కేవలం 2.31 టిఎంసిలను ఆయకట్టు కింద సాగవుతున్న 53 వేల ఎకరాలకు కేటాయించారు. అయితే సాగునీటి కాలువల ఆధునికరణ ఏళ్ళు తరబడి చేపట్టకపోవడంతో కింద వరకు నీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ నేపథ్యంలో శివారు రైతాంగం అతివృష్టి, అనావృష్టి పరిస్థితులకు గురై నష్టాలకు లోనవుతున్నారు.

తాళ్ళరేవు, కాజులూరు మండలాల్లోనూ నీటి ఎద్దడి

ఈ రెండు మండలాల్లోనూ సుమారు 1500 ఎకరాల్లో సాగునీటి ఎద్దడి నెలకొందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జలాలు శివారు ఆయకట్టుకు సక్రమంగా అందకపోవడంతో పంటలను నష్టపోవాల్సి వస్తుందని పలు గ్రామాలకు చెందిన రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలను ఆధునీకరణ చేయించి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పెదపూడిలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - యంత్రాంగం

భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలని మార్చి 1న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. **పిఠాపురం** స్థానిక రామా థియేటర్ సెంటర్‌లో మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయ కులు డి.సత్య నారాయణ, వీరబాబులు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన 1214 మెమోని రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథ కాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి పెండింగ్ పెట్టిన పరిహారాలను కార్మికులకు తక్షణం చెల్లించాలని, గృహ నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గించాలని, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతో బదలాయించిన రూ.500 కోట్లు తిరిగి కార్మికుల సంక్షేమబోర్డుకి మళ్లించాలని, ప్రమాదాలలో మరణిం చిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలనే డిమాం డ్లతో చలో కలెక్టరేట్‌ను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సురి బాబు, డి.గోపాలకృష్ణ, డి.నాగేశ్వరరావు, గోవిందు, సత్తిబాబు, కృప, చిన్న పాల్గొన్నారు. **కాకినాడరూరల్** మండలంలోని తమ్మ వరం పంచా యతీ రామాలయం వద్ద ది కాకినాడ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చలో కలెక్టరేట్ కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండలం భవన నిర్మాణ కార్మికుల సెక్రటరీ వీరబాబు, నాయకులు మేడిశెట్టి వెంకట రమణ పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మి కులకు సంక్షేమ బోర్డు ద్వారా అందే ప్రభుత్వ ఆర్థిక సహాయం మంజూరు కావడం లేదని, 2019 తర్వాత ఒక్క రూపాయి కూడా సంక్షేమ బోర్డు నుంచి విడుదల చేయలేదని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు రూ.5 కోట్ల క్లెయిమ్స్ నిధులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అనంతరం గుడార గుంట, వెంకట్ నగర్, మెయిన్ రోడ్, కమల్ సెంటర్, జన చైతన్య, గోకులం, ఎస్ అచ్చుతాపురం తదితర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, సత్తిబాబు, శ్రీను తదిత రులు పాల్గొన్నారు. **పెదపూడి** స్థానిక బస్టాండు వద్ద సిఐటియు నాయకులు చలో కలెక్టరేట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ జగన్ పాలనలో భవన నిర్మాణ కార్మికుల జీవితాలు చీకటిలోకి పోయాయని అన్నారు. ప్రభుత్వమే ఇసుక సంక్షోభాన్ని సృష్టించి కార్మికుల పొట్టన కొట్టిందన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన చలో కలెక్టరేట్‌లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య భవన నిర్మాణ కార్మిక సంఘం మామిడాడ జట్లా రెడ్డి, పెదపూడి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, సాయి శ్రీకృష్ణ, శివ, మామిడాడ కార్పెంటర్స్ యూని యన్ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

29న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎజెండాలోని 19 అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

చర్చలు విఫలం..కొనసాగుతున్న ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న శాని టేషన్ కార్మిక సంఘం నాయ కులు, కాంట్రాక్టర్ మధ్య మంగళ వారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. గత 25 రోజులుగా తమ సమస్యలను పరిష్కరిం చాలని శానిటేషన్ కార్మికులు ఆందోళన చేస్తున్న విషయం విధి తమే. ఈ నేపథ్యంలోనే కార్మిక సంఘం నాయ కులను మంగళవారం శానిటేషన్ కాంట్రాక్టర్ చర్చలకు ఆహ్వానించారు. ఈ చర్చల్లో కార్మికుల డిమాం డ్లపై కాంట్రాక్టర్ గోకాడ రాంబాబుతో సిఐటియు నగర అధ్య క్షులు పలివెల వీరబాబు, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, శానిటేషన్ యూని యన్ నాయకులు సిహెచ్. విజయకుమార్, శేషు, రమేష్, వాసు చర్చించారు. ఈ సందర్భంగా పిఎఫ్ ఖాతాకు కాం ట్రాక్టర్ చెల్లించాల్సిన అమౌంట్‌పై ప్రధానంగా చర్చ సాగింది. అయితే కార్మికుల జీతాలను నామ మాత్రంగా పెంపుదల చేస్తానని కాంట్రాక్టర్ ప్రతి పాదించారు. తొలుత పిఎఫ్ ఖాతాకు జమ చేయాల్సిన అంశంపై చర్చించాలని కార్మిక సంఘం నాయకులు పట్టుబట్టారు. అందుకు కాంట్రాక్టర్ అంగీకరించక పోవ డంతో చర్చల నుంచి యూనియన్ వెనుతిరిగారు. ఈ సందర్భంగా యూనియన్ నాయ కులు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో అధి కారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. సమస్యల పరిష్కరించకపోతే మార్చి 5వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవి, పద్మావతి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న శానిటేసన్ వర్కర్లు

నగలను ప్రదర్శిస్తున్న అధికారులు

సత్యదేవునికి రూ.25 లక్షల విరాళం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవునికి విశాఖపట్నంకు చెందిన దాత రూ.25 లక్షల విరాళాన్ని అందించారు. రూ.17.50 లక్షలు విలువచేసే బంగారు ఆభరణాల తోపాటు, నిత్యాన్నదాన పథకానికి రూ.5 లక్షలు, గో సంరక్షణ పథకానికి రూ.2 లక్షలు మంగళవారం దేవస్థానం అధికారులకు అందించారు. తన పేరును ప్రకటిం చుకోవడానికి ఆయన నిరాకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కోట సుబ్బయ్య, పిఆర్ఒ కృష్ణారావు, పర్యవేక్షణ అధికారులు భాస్కర్‌రావు, స్వామీజీ పాల్గొన్నారు.

లోవరాజుకి బాక్సింగ్‌లో బ్రాంజ్ మెడల్

లోవరాజును అభినందిస్తున్న సుందరం

ప్రజాశక్తి - కరప

జార్ఖండ్‌లో జరిగిన ఉషు బాక్సింగ్ సెవెంత్ ఫెడరేషన్ కప్పు పోటీల్లో జి.భావరం గ్రామానికి చెందిన ఉండ్రు లోవరాజు 85 కేజీల విభాగంలో కాంస్య పథకాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ క్రీడల్లో కాంస్య పథకం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టిన లోవరాజును జిల్లా క్రీడల కార్యదర్శి సుందరం అభినందించారు. గ్రామ సర్పంచ్ రొక్కాల గనిరాజు, గ్రామస్తులు లోవరాజు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఆర్థిక సాయం సకాలంలో అందేలా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర కృతికాశుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వైఎస్ ఆర్ బీమా పథకానికి సంబంధించి క్లైమ్‌ల పరి ష్కారం పురోగతి, బాధిత కుటుంబ సభ్యులకు మరణం, ఎఫ్ఐఆర్, ఫోరెన్సిస్ సైన్స్ లాబొరేటరీ పోస్టుమార్టం రిపోర్టులు వంటి ఇతర అర్హతలకు సంబంధించిన ధృవపత్రాల జారీలో చోటు చేసుకుంటున్న జాప్యంపై సంబంధిత శాఖ అధి కారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణిం చిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షలు, సాధారణ మర ణానికి ఒక లక్ష నామినిగా నమోదు కాబడిన వ్యక్తి బ్యాంకు ఖాతలో నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేస్తుందన్నారు. బాధిత కుటుంబీకులకు సత్వరం ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా మృతుని యొక్క మరణం, ఎఫ్ఐఆర్, ఫోరెన్సిస్ సైన్స్ లాబొరేటరీ, పోస్టుమార్టం రిపోర్టులు వంటి ఇతర అర్హతలకు సంబంధించిన ధృవ పత్రాలను సకాలంలో జారీ చేయాలన్నారు. ఈ క్లైమ్‌లకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు బీమా పథకంలో 757 క్లైమ్‌లకు సంబంధించి రూ.10.81 కోట్ల లబ్ధిదారుల బ్యాంకు ఖాతలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్‌పి ఎంజెవి. భాస్కరరావు, డిఆర్‌డిఒ పీడీ కె శ్రీరమణి, కాకినాడ నగర పాలక సంస్థ ఎడిసి సిహెచ్. నాగ నరసింహారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.నరసింహనాయక్, డిసిహెచ్ ఎస్ డాక్టర్ స్వప్న, జిజిహెచ్ ఆర్ఎం డాక్టర్ అనిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కోటనందూరు

ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం తుని సాయి ఉత్సవ వేదికలో వాలంటీర్లకు వందనం కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ 5 ఏళ్ల కాలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాలంటీర్లు లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. వాలంటీర్లకు సన్మానం చేసి సేవా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుని మున్సి పాలిటీ చైర్ పర్సన్ ఏలూరు సుధారాణి, ఎంపిపిలు బొప్పన రాము, లగుడు శ్రీనివాస్, ఎఎంసి వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, నాయకులు పోతల లక్ష్మణ్, రేలంగి రమణగౌడ్, ఏలూరు బాలు, బోడపాటి సతీష్, చింతకాయల చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌ను సత్కరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

'నా వ్యాఖ్యలను రాజకీయం చేయొద్దు'

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకార జాతిపై తాను పొరపాటున చేసిన వ్యాఖ్యలను రాజకీయం చేయొద్దని ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి అన్నారు. తన వ్యాఖ్యల పట్ల చింతిస్తున్నానని, అన్ని కులాలు, మతాలు, ప్రజలు అంతా తనకు సమానమేనన్నారు. మత్స్యకారవర్గం అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నానని అన్నారు. తన వ్యాఖ్యల పట్ల మనస్ఫూర్తిగా క్షమా పణలు చెపుతున్నానన్నారు. అన్యధా భావించవద్దని, ఎన్నికల సమయంలో ఈ వ్యాఖ్యలపై కొంతమంది రాద్ధాంతం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ద్వారంపూడి

కార్టూ'నిజం'

విద్యుత్ ఛార్జీలు పెరిగాయ్, బియ్యం ధరలు పెరిగాయ్... కాయగూరల ధరలు పెరిగాయ్... అని గగ్గోలెట్టే బదులు బంగారం ధరలు తగ్గాయ్... కొనుక్కోవచ్చుగా..!!!

సాంకేతిక సాగుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికను గుణంగా వస్తున్న శాస్త్ర, సాంకేతికతను అందిపుచ్చుకుని సాగు చేయడం ద్వారా రైతులు అధిక దిగుబడులను సాధించగల్గుతారని మార్టేరు సహ పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఏరువాక కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాకి ఆయిన అధ్యక్షత వహించి మాట్లాడారు. స్థానిక ఏరువాక కేంద్రంలో నిష్ణా తులైన శాస్త్రవేత్తలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రీయంగా చేపట్టి పరి శోధన ఫలితాలను రైతుల ముంగిట చేర్చుతున్నా రన్నారు. జిల్లా రైతాంగం ఈ పరిశోధనా ఫలితా లను అందిపుచ్చుకుని నాణ్యమైన అధిక దిగుబడుల ద్వారా అధికాదాయం పొందవ చ్చన్నారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకట నరసింహారావు 2023-24 సంవత్సరంలో చేపట్టిన వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ప్రగతిని, పంటలు దిగుబడులు, పంటల స్థితిగతులు, చీడ పీడలు, క్షేత్ర సందర్శనలు, నూతన వంగడాల ప్రదర్శన క్షేత్రాలు, సార్వా, దాళ్వా సాగులో చేపట్టిన కార్యక్రమాల నివేదికను నివేదించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ బి.ముకుందరావు మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్స రంలో భాగంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ సమావేశంలో ఆత్మ పిడి వై జ్యోతిర్మయ్, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ పి.మునిరత్నం, డాక్టర్ సుధీర్, డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఆర్ డాక్టర్ శ్రీనివాస్

టెక్నికల్ ఫెస్ట్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న విభాగ అధిపతి వెంకట రాజేష్

ప్రజాశక్తి - గండేపల్లి

ఈ నెల 24, 25 తేదీల్లో గుంటూరు చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఉద్ఘోష్ - 2కె24'లో సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం విద్యార్థులు పేరిట నిర్వహించిన టెక్ ఫెస్ట్‌లో టెక్నికల్ క్విజ్, వెస్టన్ డాన్స్ పోటీల్లో డి.రోహిణి ప్రియ, ఆర్.విజయదుర్గ, టి.తేజశ్రీ, ఎం.శశి ప్రియాంక లు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు రూ.700 నగదు ప్రోత్సాహంతోపాటు, బహుమతులను గెలుచుకున్నారని విభాగ అధిపతి డాక్టర్ ఎం.వెంకటరాజేష్ తెలిపారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో టిడిపి అధినేత చంద్ర బాబు నిర్ణయం మాకు శిరోధార్యమని, ప్రతి కార్యకర్త అధిస్తానం మాటకు కట్టు బడాల్సిందేనని మాజీ జడ్‌పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కాకినాడ రూరల్ అభ్యర్థిగా జనసేన ప్రస్తుత ఇన్ ఛార్జ్‌గా ఉన్న పంతం నానా జీని అభ్యర్థిగా ప్రకటిం చిన నేపథ్యంలో కాకినాడ రూరల్ పార్టీ అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర ఆధ్వర్యంలో మంగళవారం ఆయన టిడిపి కార్యా లయంలో మీడియా సమా వేశంలో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కోసం టిడిపి-జనసేన ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు వివిధ రకాల సర్వేల ఆధారం గానే అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. చంద్ర బాబును సీఎంగా చూడాలంటే కొన్ని త్యాగాలు తప్పవన్నారు. పొత్తుల కారణంగా అనేక చోట్ల సీని యర్లకు టిక్కె ట్లు రాలేదని, నాతో పాటు టిడిపికి చెందిన మరో ఆరుగురుకు టికెట్ వస్తుందని ఆశించామని అన్నా రు. పార్టీలో వ్యక్తులు ముఖ్యం కాదని, టిడిపి నిర్ణ యమే శిరోధార్యమన్నారు. వ్యక్తిగత లబ్ధి కన్నా పార్టీ నిర్ణయమే ముఖ్య మన్నారు. ప్రజల అంచ నాలకు తగ్గట్టు నాయ కులు, కార్యకర్తలు నడుచు కోవాలన్నారు. పార్టీ పదవులు తీసుకుని గుర్తింపు పొందిన నాయకులు పార్టీ ప్రకటించిన అభ్యర్థి పంతం నానాజీకి మద్ద తుగా నిలిచి అత్యధిక మెజా రిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి అరాచక పాలనను అంతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో పంతం నానాజీని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి సభ్యులు బొంతు నాగేశ్వరరావు, దంగేటి వెంకటరమణ, మాజీ వైస్ సర్పంచ్ పాలిక రామ్మోహన్, నాయకులు పాలిక సింహాచలం, దమ్ము నూకరాజు, కోరాడ రాము, కోరాడ నరసింహమూర్తి, పామల మల్లేశ్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నులుకుర్తి

నేరాలు ఘోరాలు

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఆటోలో నిబంధనలకు విరుద్ధంగా నాటుసారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, ఆటోతో పాటు, 60 లీటర్ల సారాను ఎస్ఇబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఇబి అధికారులు గొల్లపేట వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆటోలో తరలిస్తున్న సారాతోపాటు, వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఇబి సిఐ ఎల్.చిరంజీవి తెలిపారు. అలాగే కిర్లంపూడి ప్రత్తిపాడు మండలాల్లో కేసులు నమోదు చెయ్యించుకుని తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎస్వి ఎం.ఆశాలత, సిబ్బంది వెంకన్నదొర, కృష్ణార్జున, దొరబాబు, రాంబాబు, వీరభద్రరావు, రాజు, భాస్కరరావు, సరాం పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన రావిపాటి వెంకటేష్(29) మంగళవారం మృతి చెందాడు. వెంకటేష్ రాజమహేంద్రవరంలోని ఆపోలో ఫార్మసీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 26న విధులను ముగించుకొని రాత్రి 9.30 ప్రాంతంలో ఇంటికి బయలుదేరాడు. ధవళేశ్వరం గ్రామానికి చేరుకునే సరికి ఎదురు వస్తున్న బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

స్కూల్లో రికార్డులను పరిశీలిస్తున్న డిఇఒ

డిఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల, యల్లమిల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల, సూరంపాలెం జడ్పి ఉన్నత పాఠశాలలను డిఇఒ పి.రమేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థుల బ్యాగులు, ష్యూస్ వేసుకురావడంపైనా, 3 నుంచి 9 తరగతి విద్యార్థులకు నేర్పించాల్సిన టోఫెల్ అంశాల్ని వెనుకబడిన వారికి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు బ్యాగులు, ష్యూస్, యూనిఫామ్ తప్పనిసరిగా వేసుకుని వచ్చేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలకు వచ్చేలా హెచ్ఎం, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటిపై ఫిర్యాదులు వస్తే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఎంఇఒ కె.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొటీన్‌తో రోగ నిరోధక శక్తి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మానవ శరీరంలో కణాల పుట్టుకకు, రోగ నిరోధక శక్తి పెరగడానికి ప్రోటీన్లు ఎంతో అవసరమని పోషకాహార నిపుణులు పి.పార్థసారధి అన్నారు. బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రోటీన్ దినోత్సవం పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, టీనేజర్లకు ప్రోటీన్లు చాలా అవసరమని అన్నారు. వీటిని ఆహార పదార్థాల ద్వారా మాత్రమే అందించాలన్నారు. ధాన్యపు గింజలు, మాంసాహారం, పప్పు దినుసులు, పాలు, గుడ్లు, చేపలు, కూరగాయల ద్వారా లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అరుదైన రోగాలకు మనోధైర్యమే మందు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చికిత్సకు లొంగని అరుదైన రోగాలకు మనోధైర్యమే మందు అని ప్రకృతి వైద్యులు డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ అన్నారు. బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అరుదైన వ్యాధుల నివారణ దినోత్సవం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి, క్యాన్సర్ వంటి రోగాలకు మనో ధైర్యమే మందు అని అన్నారు. ధైర్యంగా వీటిని ఎదుర్కొంటే ఎక్కువ కాలం జీవించవచ్చని అన్నారు. నేటి ఆధునిక వైద్య చికిత్సల్లో ఇటువంటి వ్యాధులకు మంచి మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇవి వినియోగించి, ధైర్యంగా ఉంటే ఎక్కువకాలం జీవించవచ్చని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, మంచి నిద్ర, శారీరక వ్యాయామం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

29న కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట



సామర్లకోట ట్రూగాస్పెల్ చర్చ్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ నెల 29వ తేదీ గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రెవ. డాక్టర్ సువార్తరాజు, షారోన్ సువార్తరాజు తెలిపారు. ట్రూగాస్పెల్ చర్చిలో నిర్వహించే ఈ శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితంగా కంటి పరీక్షలు జరిపి మందులు అందించనున్నట్లు చెప్పారు. అలాగే ఆపరేషన్ అవసరమైనవారికి క్రిస్టియన్ మెడికల్ ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

యానాం వార్తలు

పశువులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

ఆకట్టుకున్న పశు, కోళ్ల ప్రదర్శన

ప్రజాశక్తి - యానాం

యానాం పశు సంవర్ధక, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పశు, కోళ్ల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. స్థానిక పశువుల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉన్న పశువులను, కోళ్లను, కుక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా రైతులతోను, కుక్కలు, కోళ్ల పెంపకందారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అన్ని విధాలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో ఉత్తమంగా నిలిచిన వాటికి సంబంధించి ఆయా రైతులు, పెంపకందారులకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఆంధ్రు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

యానాంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. ప్రభుత్వ చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం సాయంత్రం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది నవంబర్ 14 న నిర్వహించాల్సిన ఆయితే అనివార్యకారణాల వల్ల నిర్వహించకపోవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అన్ని రంగాలలో ముందుకు సాగేవిధంగా ,ప్రోత్సహించాలని, పిల్లల ఆసక్తిని గమనించి వారు ఆ రంగంలో రాణించేవిధంగా ప్రోత్సాహించాలన్నారు. బాల, బాలికలు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి, ఆర్ఎఒ మునుస్వామి బహుమతులు అందజేశారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ రామకృష్ణ, సమగ్రశిక్ష అభియాన్ అధికారి ప్రభాకర్, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆర్.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం కనకాలపేటలోని ధనలక్ష్మి కాలనీలో ఎంపీ నిధులతో రూ.19.87 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం భూమి పూజ చేశారు. గత కొన్నేళ్లుగా రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే రోడ్ నిర్మించాలని ఇటీవల ధనలక్ష్మి కాలనీ వాసులు ఎంఎల్ఎను కలిసి కోరారు. దీనికి స్పందించిన ఎంఎల్ఎ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ మేరకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంఎల్ఎను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి, మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సిఐ షణ్ముగం, ఎస్ఐ మురుగన్, ఆదినారాయణ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ రుణాల నిధులు మంజూరు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి స్లమ్ క్లియరెన్స్ బోర్డు ద్వారా యానాంలో గృహ నిర్మాణం చేపట్టిన ఆయా లబ్ధిదారులకు నిధులు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం తెలిపారు. మూడు విడతలకు సంబంధించి మొత్తం 67 మంది లబ్ధిదారులకు రూ. 84.40 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 52 మంది లబ్ధిదారులకు రూ.62 లక్షల 40 వేలు, రెండవ విడతలో 9 మంది లబ్ధిదారులకు 14 లక్షల 40 వేలు, అలాగే 3వ విడతలో ఆరుగురికి రూ.7 లక్షల 60 వేలు మంజూరు అయ్యాయని, ఆ నిధులను ఆయా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు.

మందుల కిట్లను అందిస్తున్న సర్పంచ్ భాస్కరరావు

పేదల ఆరోగ్య భద్రతకే ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - కాజులూరు

పేదల ఆరోగ్య భద్రత కొరకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని పల్లిపాలెం సర్పంచ్ వడ్డపాటి భాస్కరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పల్లిపాలెంలో జెఎఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్ధారణ, రక్త పరీక్షలు, నీరుడు పరీక్షలు, రక్తపోటు, డయాబెటిస్ సంబంధిత వ్యాధులకు డాక్టర్ సుప్రియ, డాక్టర్ రక్షిత, డాక్టర్ అనూష, డాక్టర్ సత్తిబాబు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో జెఎఎస్ శిబిరాలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగానే మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది సురేష్, వెంకటరావు, దుర్గాదేవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో జరుగుతున్న టిడిపి - జనసేన పార్టీల ఉమ్మడి సభను జయప్రదం చేద్దా మని నియోజవర్గ టిడిపి పరిశీలకులు మళ్ళ సురేం ద్ర, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళి పూడి వెంకటరమణ పిలుపునిచ్చారు. మంగళ వారం టిడిపి, జనసేన ఉమ్మడి సమా వేశం స్థానిక టిడిపి కార్యాలయంలో కట్టా త్రిమూ ర్తులు అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా దాట్ల సుబ్బరాజును మొదటి జాబితాలో ప్రకటించిన చంద్రబాబు, పవన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఐక్య మత్యమంతో రాబోయే ఎన్నికలను ఎదుర్కొని సుబ్బరాజును గెలిపించుకోవాలని సూచించారు. ఎంతో ప్రతి ష్టాత్మకంగా ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్న సభకు వేలాది గా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మొపూరి వెంకటేశ్వర రావు, పొన్నమండ రామలక్ష్మి, సాగి బాబ్జీ రాజు, పిల్లి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక ఎపిఐఐసి కాలనీలో అడ బాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి కొంత మంది వ్యక్తులు ఒక పేరుతో సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా సమాజ సేవ చేయడాన్ని స్వచ్ఛంద సేవా సంస్థగా పిలుస్తామన్నారు.

ఆదిత్యలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి

ప్రజాశక్తి - కాకినాడ

ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయుడు, ఇతరులు

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ దుష్ట ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించి, జీవించినా మరణించినా దేశం కోసమే అని గుండెల్నిండా దేశభక్తి నింపుకున్న దేశభక్తుడు ఆజాద్ అని కొనియాడారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, ఫిషరీస్ హెచ్ఒడి కె.మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రత్నగిరిపై షూటింగ్ సందడి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి రత్నగిరి కొండపై పచ్చలమల్లి సినిమా ష్యూటింగ్ సన్నివేశాలు భక్తులను సందడి చేశాయి. మంగళవారం ప్రాకార సేవ నిర్వహించే ప్రాంతంలో అల్లరి నరేష్, అమృత అయ్యర్ హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న వీరిద్దరిపై కొరియోగ్రాఫర్ భాను గ్రూప్ సాంగ్ సన్నివేశాలు చిత్రీకరించారు. అశ్వ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి షోలే బతికే షో బెటర్ దర్శకుడు సుబ్బు తనకి ఇస్తున్న రాజేష్ దందా నిర్మాతగా ఉన్నారు. ఈ సినిమాలో ఐదు పాటలు ఉన్నాయని, ఇప్పటికే అన్నవరం చుట్టుపక్కల పరిసర పల్లె ప్రాంతాల్లో సన్నివేశాలు జరిగాయని, మే నెలాఖరు నాటికి ష్యూటింగ్ పూర్తి అవుతుందని ఆగస్టు నెలలో సినిమా విడుదల చేస్తామని ప్రొడక్షన్ మేనేజర్ గిరిధర్ ప్రజాశక్తికి తెలిపారు.

'రాబోయేది జనసేన, టిడిపి ప్రభుత్వమే'

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్రంలో రాబోయేది జనసేన, టిడిపి ప్రభుత్వమేనని కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. జనసేన పార్టీ నాయకులు పుల్ల శ్రీరాములు, చైర్మన్ శ్రీను ఆధ్వర్యంలో ముద్దన సూర్య ప్రకాశరావు బ్రదర్స్ వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భ:గా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ జనసేన పార్టీ గెలుపుకు నాంది సర్పవరం పుణ్య క్షేత్రం (గ్రామం) అని, నా వెంటే ఉన్న పుల్ల శ్రీరాములు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నాకు కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థిగా అవకాశం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్ల వీరబాబు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ధర్నా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరు రిజర్వాయర్‌లో అక్రమ ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ధర్నాలో రాష్ట్ర నాయకుడు దాడిశెట్టి వీరబాబు మాట్లాడుతూ జగనన్న కాలనీ సమీపంలోని ఏలేరు కాలువలో అక్రమార్కులు ఇసుకను తవ్వకుపోతున్నారని అన్నారు. తిరుమాలి ఇరుపాక గ్రామాల మధ్య ఇండియన్ ఆయిల్, గ్యాస్ పైప్ లైన్లు నిర్మాణంలో ఉన్నందున ఏదైనా ప్రమాణం సంభవిస్తే 50 గ్రామాలు స్మశానం అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏలేశ్వరం ఎస్ఐ కిషోర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శిడగం వీర్రాజు, డి.రమేష్, అర్జునరావు, పిన్నింటి మంగతాయారు, కె.నాగలక్ష్మి పాల్గొన్నారు.

దళితులకు సమన్యాయం

ప్రజాశక్తి - సామర్లకోట

దళితులకు సమన్యాయం చేసేందుకు రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ ముందుకు రావడం లేదని దళిత సంక్షేమ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టా జానకీ రామారావు అన్నారు. మంగళ వారం స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి తమ సంస్థ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. రాజకీయంగా దళితులకు ఎవరు అండగా ఉంటారో వారికి తమ మద్దతును తెలియజేస్తామన్నారు.

సర్టిఫికెట్స్ పడిపోయినవి

ది. 27-02-2024న వాసంశెట్టి ఉపేంద్ర, తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతీకి చెందిన నేను 2004లో 10వ తరగతి, 2006లో ఇంటర్మీడియట్ ఎంపిసి పూర్తిచేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము బైక్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్‌ల ఒరిజినల సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **వాసంశెట్టి ఉపేంద్ర**
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి
కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతి
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 99899 75003

ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజేతలకు ట్రోఫీ అందిస్తున్న నాయకులు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడురోజులుపాటు జరిగిన అంతర్ జిల్లాల ఖో ఖో పురుషులు, మహిళల పోటీలు సోమవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోసెస్, నిర్వాహక కమిటీ కార్యదర్శి ఊబా జాన్‌కెనడిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మహిళా, పురుషుల విభాగాల నుంచి ప్రకాశం జిల్లాకు చెందిన టీములు విన్నర్స్‌గా నిలవగా, మహిళల విభాగం నుంచి రన్నర్స్‌గా కష్ణ జిల్లా టీము, పురుషుల విభాగం నుంచి రన్నర్స్‌గా విజయనగరం జిల్లా టీము నిలిచాయి. ఖోఖో ఉభయ గోదావరి జిల్లాల సంఘం కార్యదర్శి కె పట్టాభి రామ్ మాట్లాడుతూ విన్నర్స్‌గా నిలిచిన జట్లు మార్చి 27 నుంచి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎ.లక్ష్మినారాయణ, ఖోఖో రాష్ట్ర అధ్యక్షులు టిఎస్ఆర్‌కె ప్రసాద్, కార్యదర్శి సీతా రామరెడ్డి, జాతీయ కోచ్ పోతుల సాయి, వార్డు కౌన్సిలర్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదాన శిబిరం నిర్వహణ

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక హెల్పింగ్ హాండ్స్ 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళ వారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. మదర్ బ్లడ్ బ్యాంక్‌కు సేకరించిన రక్తాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, రక్తదాతలు పాల్గొన్నా రు.

దస్తావేజు పోయినది

తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం శివారు, రామచంద్రపురం వాస్తవ్యురాలు అయిన ఉండవల్లి ప్రభాకరరావు, భార్య ఉండవల్లి పద్మావతి తెలియజేసుకొనునది, నాకు పోలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో **211/1990** నంబరుతో రిజిస్టర్ ద్వారా పొందిన ఆస్తి కలదు. ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని సీతానగరం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ దస్తావేజులు దొరికినవారు క్రింద తెలియబర్చిన అడ్రసుకు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి ప్రభావతి
భర్త: ప్రభాకరరావు, డో.నెం. 4/17
గణేష్ దేవాలయం వీధి, రామచంద్రపురం
పురుషోత్తపట్నం శివారు, సీతానగరం మండలం,
తూ॥గో॥జిల్లా, సెల్: 9553206749

సర్టిఫికెట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, పొట్టిలంక గ్రామానికి చెందిన కోరశిఖ తేజ, తండ్రి: శ్రీనివాస్ అను నేను మార్చి 2015వ సంవత్సరంలో 10వ తరగతి పాసైయున్నాను. సదరు ఉత్తీర్ణత సాధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ **PC/09/08116/0099688/8** నెంబర్ గల సర్టిఫికెట్ పొందియున్నాను. పొట్టిలంక నుండి జిరాక్స్ నిమిత్తం వీరవరం వెళ్లి తిరిగి వచ్చుచుండగా మార్గ మధ్యలో 10 తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. దొరికినవారు క్రింది చిరునామాను సంప్రదించాలని కోరుతున్నాను.

కోరశిఖ తేజ
తండ్రి: శ్రీనివాస్, డోర్ నెం. 1-232
పొట్టిలంక, కడియం మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90593 74088

IN THE COURT OF HONOURABLE VII ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
O.S NO: 317 /2023

Between:
State Bank of India, RASMEC & SARC, Rajahmundry Rep. by its Manager. ....*Plaintiff*

VS

Durgam Venkateswarlu. ...*Defendant*

SUMMONS

To:
Durgam Venkateswarlu, S/o. Subbaiah, D.No: 73-21-19/4, Baba Nagar, Near Narayanapuram, Rajahmundry - 533101.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 2,75,705/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **13-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

IN THE COURT OF HONOURABLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
OS NO: 255/ 2023

Between:
State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by. its manager. ...*Plaintiff*

VS

Boggu Sunil Kumar Reddy ...*Defendant*

SUMMONS

To:
Boggu Sunil Kumar Reddy, S/o. Krishna Reddy, Flat NO: 102, G.K. Royal Apartments, D.NO: 84-2-1/1, Padmavathi Nagar, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed a suit against you for recovery of the amount **Rs 2,78,722/-** with subsequent interest and other reliefs. The above suit stand is posted to **12-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 178/2021

Between:
సత్తి సూరారెడ్డి, తండ్రి: సత్తి పనసారెడ్డి, హిందువు, వయస్సు 51 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 19-56/64, శ్రీనగర్, మండపేట, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు JCJ. -వాది

మరియు

నాగిడి కామేశ్వరమ్మ (died) మరియు ఇతరులు -ప్రతివాదులు

1. నాగిడి కామేశ్వరమ్మ, భర్త: లేటు కామేశ్వరరావు, వయస్సు 70 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ (died)

2. పెమ్మాడ సత్యవేణి, భర్త: సత్యనారాయణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

3. నాగిడి సత్యనారాయణ, తండ్రి: లేటు కామేశ్వరరావు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

4. సరిపల్లి సత్య, భర్త: కృష్ణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 46 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

5. ధర్మాడి శ్రీలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

6. పినపోతు శ్రీదేవి, భర్త: పల్లపురాజు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

పై నెంబరు దావా గ్రంథములో వాది మీలో 6వ ప్రతివాది మరియు 1 టు 5 ప్రతివాదుల పైన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో రూ. 5,16,000/-లకు దావా దాఖలు చేసినందున మరియు వాది, 6వ రెస్పాండెంట్/ ప్రతివాది మరియు 1 టు 5 రెస్పాండెంట్స్/ ప్రతివాదుల పైన I.A. No. 297/2021 రులో మీ యొక్క ఆస్తిని తోడజప్తు చేయమని పిటిషను దాఖలు చేసియున్నారు.

సదరు పై దావా గ్రంథములోను మరియు I.A. నెంబరులోను శ్రీ కోర్టు వారు 6వ ప్రతివాది అయిన మీకు పలుమార్లు సమన్లు మరియు నోటీసులు పంపించినప్పటికి మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించినందున మీకు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై దావా గ్రంథములోను మరియు పై I.A. నెంబరులోను మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 14-03-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ వాదనను తెలియపరచుకోవలెను. లేనియెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించబడునని మీకు తెలియపరచడమైనది.

వి.ఎస్.ఎస్.చౌదరి, అడ్వకేట్ & నోటరీ
మండపేట — మండపేట, తూ॥గో॥జిల్లా
తేది.27-02-2024 — సెల్: 9849582160

ఎంసిసిపై అవగాహన అవసరం: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసిసి) అమల్లోకి వస్తుందని, కావున ఎంసిసిపె రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన అవసరమనిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓటరు నమోదు, తొలగింపులు, సవరణల కొరకు అందిన ధరఖాస్తుల పరిష్కారం, ఇవిఎంలు, వివిప్యాట్‌ల వినియోగంపై ఓటరు అవగాహనా కార్యక్రమాల నిర్వహణ, నియోజక వర్గాల వారిగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, మోడల్ కోడ్ టీమ్లు, వ్యయపరిశీలన టీముల ఏర్పాటు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలకు ప్రకారం జిల్లాలోని 1637 పోలింగ్ కేంద్రాలన్నింటిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేయడం జరిగిందిన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాసిటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వైలెన్స్, అకౌంటింగ్ టీమీలు, ఎఇఒల నియామకం పూర్తయిందని, ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఈ బృందాలు పనిచేయడం ప్రారంభిస్తాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 386 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించామని, వీటిలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమంగా అమలయ్యేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఒ డి.తిప్పేనాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

యువ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

భారత స్వాతంత్ర ఉద్యమంలో చంద్రశేఖర్ ఆజాద్ దేశభక్తి ఎనలేనిదని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు కొనియాడారు. బోటు క్లబ్బు వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ భారత స్వాతంత్ర పోరాటంలో యువకుల తెగువను ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. నాయకుడిలా కాకుండా ఒక సేవకుడిలా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. అటువంటి వీరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, పిఎస్ఎన్.మూర్తి, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.67/2018, ఓ.యస్.నెం.340/2010

డిహెచ్ఆర్ : కొండేపాటి జలాచంద్రరావు, తండ్రి : రామచంద్రరావు, వ.53 సం. హిందూ, పురుషుడు, వ్యవసాయం, కలవలపల్లి, చాగల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. కె.యస్.సి.జె.సి.

వెర్సస్

1) శ్రీ చక్కా రాజు (డైడ్)
2) శ్రీమతి చక్కా ఆదిలక్ష్మి భర్త : పోలారావు, వ.61, హిందూ, స్త్రీ, గృహిణి, నిడదవోలు టు సింగవరం రోడ్డు, నిడదవోలు, పశ్చిమ గోదావరి **జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. ఎన్.డి.డి.జె.సి.జె.సి.**
3) శ్రీమతి చక్కా కుసుమకుమారి, భర్త: లేటు. చక్కా రాజు, వ.38లు, హిందూ, స్త్రీ, గృహిణి, ప్రస్తుతం : యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా.
4) చక్కా శ్రీనివాస రావు, తండ్రి: లేటు. రాజు, వ.21లు, హిందూ, పురుషుడు, విద్యార్థి, ప్రస్తుతం: యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా,

వేలం ప్రకటన

ఈ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు ఇ.పి. షెడ్యూలు ఇస్తిహారు దాఖలా జెడిఆర్స్ స్థిరాస్తిని ది.25-3-2024వ తేదీ ఉదయం గం. 10-30ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం వేయుదురు. గాన కావలసిన వారు పాడుకొనవచ్చును. మిగతా వివరములకై పై కోర్టు నాజరు గారి వద్ద గాని, లేక డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్ గారి వద్ద తెలుసుకొనవలెను.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం : తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నిడదవోలు మున్సిపాల్టీ పరిధిలోని నిడదవోలు పట్టణంలోని జెడిఆర్స్ తాలూకు సంపూర్ణ హక్కుభుక్తములలో గల ఆర్.యస్.నెం.167/1రు 13వ వార్డులో పాత డోర్ నెం. 13-15-15, కొత్త వార్డు నెం. 13-14-2/41 ఇంటికి దగ్గరలో గల 150 చ.గ.లు స్థలమునకు **హద్దులు : తూర్పు** : అ 37-6 లు రోడ్డు **దక్షిణం :** అ 35-6 వరదా కృష్ణవేణి గారి తాలూకు స్థలం **పడమర** : అ 37-6లు చక్కా ఆదిలక్ష్మి, **ఉత్తరం** : అ 37-6లు యెరుబూడి సోమేశ్వరరావు గారి స్థలం. యీ హద్దుల మధ్య చ.గ.150లు స్థలం.

డి.హెచ్.ఆర్.విలువ	:	**రూ.2,00,000/లు**
అమీనా విలువ	:	**రూ.22,50,000/- లు**
యస్.ఆర్.ఒ. విలువ	:	**రూ.6,00,000/-లు**
జెడిఆర్స్ విలువ	:	**నిల్**

ఇట్లు
సం/-మేడూరి వి.యస్.కె.శ్రీనివాస్, న్యాయవాది
డోర్ నెం.10-7-1, గౌతమీనగర్, కొవ్వూరు, కొవ్వూరు మండలం, ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), సెల్ నెం.9705197335

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 594/2023 in **O.P. No. 42/1973**

Between:
Jammi Venkata Krishna Rao ...*Petitioner*

AND

J.V.H.Dikshitulu & Others ..*Respondents*

R-1: Jammi Venkata Hanuma Dikshithulu, S/o. Chikka Rao, Hindu, aged 88 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-2: Jammi Koneti Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-3: Jammi Srinivasa Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

...1, 2, 3 Respondents

పై నెంబరు పిటిషన్‌లో 1, 2, 3 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి — **ఎం.జగన్నాథ దాస్**
27-3-2024 — అడ్వకేట్, రాజమండ్రి